India Media Monitor

# Sakshi

## New discovery in 4 sector

**Date: 19/12/2013 | Edition: Hyderabad | Page: 13 | Source: Bureau | Clip size (cm): W: 12 H: 15**

**Clip: 1 of 1**

# ఆ నాలుగు రంగాల్లో కొత్త ఆవిష్కరణలు జరగాలి




సదస్సులో మాట్లాడుతున్న గవర్నర్ నరసింహన్

### గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్

- 8వ టై ఎంటర్‌ప్రెన్యూరియల్ సమిట్ ప్రారంభం

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: దేశ ప్రగతికి కీలకమైన ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, ఆహార తయారీ రంగాల్లో మరిన్ని కొత్త ఆవిష్కరణలు జరగాల్సిన అవసరం ఉందని రాష్ట్ర గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్ ప్రకటించారు. వ్యవసాయ భూమి, నీటి లభ్యత తగ్గుతుండటంతో పెరుగుతున్న జనాభాకి కనీస ఆహార భద్రత కల్పించడంపై దృష్టిసారించాలన్నారు. హైదరాబాద్‌లో జరుగుతున్న ఎనిమిదవ టై ఎంటర్‌ప్రెన్యూరియల్ సమిట్‌ను గవర్నర్ బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్య పూర్తి చేసిన వాళ్ళు ఆ చదువుకు సంబంధం లేని పోలీస్ కానిస్టేబుల్ వంటి ఉద్యోగాల్లో చేరుతున్నారని, అంటే మన విద్యావ్యవస్థలో ఎక్కడో లోపం ఉందని దీన్ని సరిచేయాల్సిన బాధ్యత ఉందన్నారు. రాష్ట్రంలో పరిస్థితులు ఎలా ఉన్నప్పటికీ ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులకు అనుకూలమైన రాష్ట్రమని, ఇక్కడ ఎన్నో కేంద్ర సంస్థలు ఉండటంతో యువ పారిశ్రామిక వేత్తలు ఇక్కడ పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఆయన కోరారు. రిస్క్ చేయకపోతే తగిన ప్రతిఫలం పొందలేరని, అది నవకల్పనలతోనే సాధ్యమవుతుందన్నారు. స్పీకర్ నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రాష్ట్రం గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నా, పరిశ్రమలను ప్రోత్సహించడంలో ముందుంటోందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు గీతారెడ్డి, పొన్నాల, టై హైదరాబాద్ ప్రెసిడెంట్ మురళి బుక్కపట్నంలతో పాటు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు అనేక మంది పాల్గొన్నారు. 3 రోజుల పాటు జరిగే ఈ సమావేశంలో జీఎంరావు, ప్రతాప్ రెడ్డి, రోనీ స్క్రూవాలా తదితర పారిశ్రామిక వేత్తలు పాల్గొంటున్నారు.